జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖిమ్మం
ఆదివారం 15 నవంబర్ 2026
పేజీలు : 8

డిసెంబర్ 9 నాటికి వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి



5

రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ముఖ్యమంత్రి చేతులమీదుగా కాలనీ ప్రారంభోత్సవం

మౌళిక వసతుల పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం

లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదని స్పష్టీకరణ

వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి

వెలుగుమట్లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్.. ఎమ్మార్పీని మించి వసూళ్లు
- రేషన్ బియ్యానికీ సన్నబియ్యం ముసుగేనా?
- అక్రమాలు జరుగుతున్నా అధికారుల కళ్లు తెరుచుకోవా?

సన్న బియ్యం పేరుతో ధరల దోపిడీ!



తిరుమలాయపాలెం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): సామాన్యుడి నిత్యావసరమైన బియ్యం ఇప్పుడు వ్యాపారులకు ఆదాయ వనరుగా మారిందా? సన్నబియ్యం పేరుతో ధరల దోపిడీకి తెరలేపుతున్నారా? ప్రభుత్వం నిర్ణయించిన

- మిగతా9లో



రాత్రి వేళల్లోనే ఆగని ఇసుక మాఫియా

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట లేదా.?

రాత్రి వేళల్లో వీరికి నిబంధనలు వర్తించవా.?

అనుమతులు ఒకచోట - తోలకాలు మరొక చోట

నిద్ర నటిస్తున్న సంబంధిత అధికారులు

ఈ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేది ఎవరు.?

ఇసుక మాఫియాను పట్టించుకునే అధికారులు లేరా.?

మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్న ప్రజలు

బోనకల్, నవంబర్ 14 (ప్రజా జ్యోతి): ఇసుక మాఫియాకు ఏమాత్రం అడ్డుకట్ట పడటం లేదు. అనుమతులు లేకుండా మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా ఇసుక మాఫియా కొనసాగుతుంది. ఈ అక్రమ

- మిగతా9లో

అంగన్వాడీల్లో కోడి గుడ్ల కొరత..

- చిన్నారులకు పౌష్టికాహారం కరువు!
- చిన్నారులకు పౌష్టికాహారం అందేదెలా?
- మండలంలోని పలు గ్రామాల్లో సరఫరా లేని వైనం
- ఐసీడీఎస్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు!



వివరాలు8లో

బాలికల కళాశాలలో
బాలల దినోత్సవ వేడుకలు





సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి) పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే సెలెబ్రేషన్స్ శనివారం ఘనంగా నిర్వహించినారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, క్లాస్ లో పాఠాలు చెప్పడం జరిగింది, ఉపాధ్యాయు లే జడ్జి లుగా విధులు నిర్వహించారు, ఇరవై మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించారు, ప్రతి రోజు ఉపాధ్యాయులు ఎలాగైతే పాఠాలు చెపుతారో,విద్యార్థులు కూడ అలాగే మంచిగా ప్రిపేర్ అయ్యి పాఠాలు చెప్పారు, అలాగే నాన్ టీచింగ్ ప్రిన్సిపాల్ గా, రికార్డ్ అసిస్టెంట్ గా, జూనియర్ అసిస్టెంట్ గా, ఆఫీస్ సబర్థినెంట్ గా కూడ ఉద్యార్థులు వ్యవహరించారు, ప్రిన్సిపాల్ గా గుంజ ఉమశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గా జొన్నలగడ్డ సిరివల్లి, ఎకనామిక్స్ అధ్యాపకులు గా షేక్ హసీనా, భవాని, కామర్స్ అధ్యాపకులుగా తెల్లూరి గోపిక, మాథ్స్ అధ్యాపకులుగా ముంతాజ్, కెమిస్ట్రీ సమీరా,నిరోషా, ఫిజిక్స్ నాగమణి, దీపికా,బోటనీ ఉష, జువలాజి స్వరూప, ఇంగ్లీష్ పునుష్క, తెలుగు రేణుక, సివిక్స్ మహేశ్వరి అధ్యాపకులు గా వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగలి జానికి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు,

ప్రతి కుటుంబానికి
ఇందిరమ్మ జీవిత బీమా చేయించాలి.

ఎ.ప్రమీల.
కారేపల్లి,
నవంబర్ 14,



ప్రజా జ్యోతి: ఈ నెల 19 నుండి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నిర్వహణపై శనివారం సింగరేణిమండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం మండల స్పెషల్ అధికారి ఏ. ప్రమీల ఆధ్వర్యంలో ఎంపీడీవో బి. పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ అధికారి మాట్లాడుతూ ఈనెల 19 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమం నమోదుపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం నుండి నమోదు ప్రక్రియ చేయించాలి ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రతి గ్రామపంచాయతీలో అన్ని కుటుంబాలను నమోదయ్యే విధంగా చూడాలని వివరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, బి పద్మ ,ఐసిడిఎస్ సిడిపిఓ కే. ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై అవగాహన
సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి) ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా సత్తుపల్లి మండల ప్రత్యేక అధికారి చందన్ అధ్యక్షతన గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయం సత్తుపల్లి నందు సమావేశం శనివారం నిర్వహించినారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి చందన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.పథకానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు కుటుంబ యజమాని వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. అర్హులైన కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించబడుతుంది.బీమా ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది,ఈ నెల 19వ తేదీ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయాలు మరియు సంబంధిత హ్యాబిటేషన్లలో దరఖాస్తులు స్వీకరించబడతాయని, దరఖాస్తుదారులు ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలి అని,గ్రామ పంచాయతీలలో కౌంటర్ల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు



చేయబడతాయి ఆని తెలిపినారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు, మండల పంచాయతీ అధికారి జోష్న, గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా
మైనారిటీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి
కాంగ్రెస్ పార్టీ సిటీ మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి.నగరంలో రహదారుల విస్తరణ,భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వంటి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే,ఇదే సమయంలో మైనారిటీల సంక్షేమం, మౌలిక అవసరాల కోసం ఇచ్చిన హామీల అమలులో క్షేత్రస్థాయిలో ఆశించిన వేగం కనిపించడం లేదని స్థానిక మైనారిటీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ సిటీ మైనారిటీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ అభిప్రాయపడ్డారు.?మైనారిటీల ప్రధాన డిమాండ్లు, ఎన్నికల సమయంలో, ఆ తర్వాత జరిగిన పలు సమావేశాల్లో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టమైన భరోసా ఇచ్చారని మైనారిటీ నేతలు గుర్తు చేస్తున్నారు.?ముఖ్యంగా ఖమ్మం నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ముస్లిం శ్మశాన వాటికల (ఖబరస్తాన్) కోసం భూమి కేటాయింపు, ఆధునిక హంగులతో కూడిన షాదీఖానాల నిర్మాణం, మైనారిటీ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనపై హామీలు ఇచ్చినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. హామీలు ఇచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ,క్షేత్రస్థాయిలో పనులు ఇంకా ప్రారంభం కాకపోవడంపై మైనారిటీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. స్వయంగా మంత్రి ఆదేశాలు ఇచ్చినప్పటికీ,సంబంధిత శాఖల అధికారులు ఈ పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఫైళ్ల కదలికలో జాప్యం జరుగుతోందని అబ్బాస్ బేగ్, స్థానిక ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

అధికార పక్షం ప్రభుత్వ వర్గాల వివరణ,

మరోవైపు, మైనారిటీల సమస్యల పరిష్కారానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కట్టుబడి ఉన్నారని అధికార పక్షం నేతలు స్పష్టం చేస్తున్నారు.ఖబరస్తాన్ భూమి కేటాయింపు విషయంలో మంత్రి ఇప్పటికే రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, స్థల పరిశీలన మరియు సాంకేతిక ప్రక్రియ



కొనసాగుతోందని వారు తెలిపారు.?నగరంలోని ఇతర అభివృద్ధి పనులతో సమానంగా మైనారిటీ కాలనీల అభివృద్ధికి కూడా నిధులు కేటాయించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.నగర అభివృద్ధిలో భాగంగా ఇతర ప్రాజెక్టులకు ఇస్తున్న ప్రాధాన్యతనే మైనారిటీల చిరకాల కోరికలైన ఖబరస్తాన్ భూమి కేటాయింపు,షాదీఖానాల నిర్మాణానికి కూడా ఇవ్వాలని మైనారిటీ నాయకులు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం ద్వారా మైనారిటీ వర్గాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అలాగే ఖమ్మం నగరంలో ముస్లిం జనాభా పెరుగుదలను అంచనాతో మరో రెండు జనాజ వాహనములు అవసరం ఉన్నదని ప్రస్తుతం రెండవదైన మంజూరు చేయాలని మంత్రి ని కోరడం జరిగింది కానీ ఇప్పటివరకు దాని ఊసలేదు కాబట్టి మరొక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాం అన్నారు.

భవిష్యత్ అంతా చినారులదే..

గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్

ఘనంగా బాలల దినోత్సవం, స్వయం పాలనదినోత్సవం.. గ్లోబల్ క్రీడోత్సవ్ విజేతలకు బహుమతుల ప్రదానం









పాలేరు ఆర్.సీ నవంబర్14 ప్రజా జ్యోతి నేటి బాలలే రేపటి పౌరులని. ఒక మొక్క ఎలా పెరిగితే ఆ చెట్టు అలా తయారవుతుందో, నేటి పిల్లలు ఎలా ఎదుగుతారో రేపటి దేశ భవిష్యత్తు కూడా అలాగే ఉంటుందని. భవిష్యత్ అంతా భావితరాలదేనని గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అన్నారు. శనివారం గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్, జేవీఆర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల పాత్రను పోషిస్తూ తోటి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులను బోధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ నేటి తరం పిల్లలే రేపటి శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు దేశాన్ని నడిపించే నాయకులని మన దేశం అభివృద్ధి చెందాలన్నా, ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబడాలన్నా అది కేవలం భావితరాలైన పిల్లల చేతుల్లోనే ఉంది. అందుకే పెద్దలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలి. ఆ పునాదులు చదవుతోనే ప్రారంభమవుతుందన్నారు. మంచి విద్యను అందించినప్పుడు భవిష్యత్ బాగుంటుందన్నారు. నాణ్యమైన విద్యనందించడం, వారిలోని సృజనాత్మకతను వెలికితీయడం వారి హక్కులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. సెల్ఫ్ గవర్నమెంట్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బోధనా నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్లోబల్ క్రీడోత్సవ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు, నాజియా అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్రాగునీటి కొరత రాకుండా ఇంకుడు గుంటలు ఏర్పాటు

పనులు ప్రారంభించిన భరణిపాడు గ్రామ సర్పంచ్ పరసా ప్రసాదరావు



వేంసూర్, నవంబర్ 14 ప్రజా జ్యోతి ప్రజలకు భవిష్యత్తులో త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమం ఇంకుడు గుంతలు వీటి ద్వారా వృధాగా పోతున్న నీటిని ఇంకుడు గుంతల్లో ఇంకింపజేసి దాని ద్వారా భూగర్భ జలాలు పెంచుకోవడానికి ప్రయత్నంలో భాగంగా భరణిపాడు గ్రామంలో సర్పంచ్ పరసా ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల కార్యక్రమం ప్రారంభమైంది ఇంట్లోని వృధా అవుతున్న నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఇంకింపజేసి భూగర్భ జలాలు పెంచడానికి ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని చెప్పారు అలాగే కమ్యూనిటీ ఇంకుడు గుంతలు కూడా ప్రవేట్ స్థలాల్లో వృధాగా ఎక్కువ పోతున్న నీటిని ఈ కమ్యూనిటీ ఇంకుడు గుంతల ద్వారా నీటిని అదా చేయవచ్చు చేసి భూగర్భ జలాలు పెంచేందుకుప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా ఎక్కడైతే బోర్లు ఉన్నాయి వాటి చుట్టూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు దీని ద్వారా భవిష్యత్తులో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండి ఎందుకు ఉపయోగపడుతుందని భరణిపాడు పంచాయతి కార్యదర్శి అజమిరా రాజు తెలిపారు సరియైన కొలతలు ఆధారంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ధారించిన వాటి ప్రకారం ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ ఆదినారాయణ తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు లబ్ధిదారులు ఉపయోగించుకొని నీటిని వృధా పోకుండా ఇంకొకరు ద్వారా ఇంకిపోయే భూగర్భ జలాలకు పెరగడానికి కృషి చేయాలని తెలిపారు

ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ గుమస్తా వెంకన్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ఆదినారాయణ ప్రజాజ్యోతి విలేకర్ బోయ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు

వన సంరక్షణ సభ్యులు జీవనోపాధి ద్వారా అభివృద్ధి చెందాలి



సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి) నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వన సంరక్షణ సమితి సభ్యులకు మరియు అటవీ క్షేత్రస్థాయి సిబ్బందికి క్షేత్రస్థాయి సాంకేతిక ఆవిష్కరణల సద్వినియోగం, జీవనోపాధుల అభివృద్ధి మరియు ఆర్థిక స్వావలంబనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన సంరక్షణ సమితి సభ్యులు అడవుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించడంతో పాటు, అందుబాటులో ఉన్న అటవీ వనరులను చట్టబద్ధంగా, పర్యావరణానికి హాని కలగకుండా,సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించుకొని స్థానికంగా లభించే వన ఉత్పత్తుల ఆధారంగా వివిధ జీవనోపాధి మార్గాలను అభివృద్ధి చేసుకోవాలని, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని వివరించారు.వన సంరక్షణ సమితి సభ్యులు కేవలం అడవుల పరిరక్షణకే పరిమితం కాకుండా, జీవనోపాధుల ద్వారా తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకొని స్వావలంబన సాధించాలని తెలిపారు.అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ మరియు మార్గదర్శకత్వం అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని సూచించారు. వన సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే స్థిరమైన అటవీ సంరక్షణ సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి రేంజ్ అధికారి యల్లయ్య, తల్లాడ రేంజ్ అధికారి ఉమా,నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిద్దులు రాహుల్ ప్రకాష్, జోగేంద్ర పాత్రు, దివ్యాన్ షు, అటవీ సిబ్బంది,వనసంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపురం జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రాజుపాలెం గ్రామ పరిధిలోని వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, చిత్రలేఖనం, విచిత్ర వేషధారణ తదితర పోటీలను నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులకు సర్పంచ్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. రత్నమ్మ, సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షుడు కర్నాటి సుధాకర్ రెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా చేపట్టాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్

చౌక ధరల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన పౌరసరఫరాల అధికారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. శనివారం పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి-1 జీసీసీ చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 2231016 ను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, తనిఖీల్లో భాగంగా రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే,దుకాణంలో ఏకంగా 67.42 క్వింటాళ్ల స్టాకు తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. తక్షణ చర్యగా దుకాణంలో మిగిలి ఉన్న 3.00 క్వింటాళ్ల నిల్వను స్వాధీనం చేసుకుని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమీప రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. సదరు చౌక ధరల దుకాణ డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత జీసీసీ మేనేజర్‌కు సిఫారసు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన సరుకులు పూర్తిస్థాయిలో అందేలా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం,హైదరాబాద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లందరికీ, రేషన్ కార్డుదారులకు ఇ-కేవైసీ ప్రక్రియ, మరణించిన యూనిట్ల తొలగింపుపై అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలు జారీ చేశారన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,37,262 రేషన్ యూనిట్లు ఉండగా,ఇప్పటివరకు 84.27% యూనిట్లకు మాత్రమే ఇ-కేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు, రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులందరూ ఇంకనూ ఇ-కేవైసీ చేయించుకోని యెడల,వెంటనే తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే రేషన్



డీలర్లు తమ పరిధిలోని ఇ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కార్డుదారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి సమాచారం అందించి త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు.దీనితో పాటు రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే, అట్టి మరణించిన యూనిట్లను వెంటనే రేషన్ కార్డుల నుండి తొలగించవలసిందిగా తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు.

తక్కెళ్లపాడు లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామ పంచాయతీలో శనివారం పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తుకు పునాదులని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మంచి ఆరోగ్యం, సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. భద్రాచలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో మధురమైన దశ అని, ఈ దశలో పిల్లలకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం నేర్పించాలని తెలిపారు. బాలల హక్కులను కాపాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూరపాటి రమేష్ పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి జిపిఓ రమేష్ బాబు ఉపాధ్యాయులు టి వెంకటకృష్ణ మాజీ ఎంపీటీసీ ముక్కర లక్ష్మారెడ్డి పాలకవర్గ సభ్యులు తలపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి శీలం రామిరెడ్డి తలుపుల విజయబాబు కూరపాటి మరియమ్మ అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు ఐకెపి సభ్యులు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో భారతదేశ తొలి ప్రధాని

స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 137 వ జయంతి వేడుకలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జవహర్ లాల్ నెహ్రూ 137 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య,మొక్క శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,ఆసిఫ్ అలీ, గ్రంధి ప్రవీణ్ లు మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ,కార్పొరేషన్ కమిటీ సభ్యులు,శ్రేణులతో కలిసి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులుగా,ఆధునిక భారత నిర్మాణ శిల్పి అని ,నెహ్రూకి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన పుట్టిన రోజు బాలల దినోత్సవంగా జరుపు కొంటామని



అన్నారు.మహాత్మ గాంధీ త్యాగం,పోరాటం పిలుపుతో నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టినారని,దేశ విముక్తి కొరకు ఎన్నో ఏళ్లుజైలు జీవితం గడిపారని,కులమతాలకు,అతీతంగా అందరికి సమాన హక్కులు ఉండాలని తద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని,ఆధునిక భారత నిర్మాణం కోసం దేశం అభివృద్ధి చెందాలంటే విద్యా,సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయాలనే ధృడ సంకల్పంతో సైన్స్ మరియు టెక్నాలజీ ఎంతో అవసరమని నేడు ప్రఖ్యాతి గాంచిన ఐ ఐ టి వంటి విద్యాసంస్థలకు పునాది వేశారని.రైతుల సంక్షేమం, దేశ ప్రగతి కోసం భారీ నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించారని వాటిని ఆధునిక భారత దేవాలయాలుగా అభివర్ణించారు. అదే విధంగా ప్రజాస్వామ్యం మరియు లౌకికవాదం భారతదేశం ఒక బలమైన ప్రజాస్వామ్య , లౌకిక దేశంగా నిలబడటానికి ఆయన వేసిన పునాదులే నేటికి మనల్ని నడిపిస్తున్నాయన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక భారతదేశం కోసం బంగారు బాటలు వేశారని వారి సేవలను కొనియాడుతూ ఆశయసాధనకు కృషి చేయాలని మనం అందరం వారు చూపిన బాటలో నడుస్తూ, ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని, దేశ ఐక్యతను కాపాడుతూ పేదరిక నిర్మూలనకు,ప్రజాస్వామ్య పరిరక్షణకు మనందరం కట్టుబడి పనిచేద్దాం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్, కొట్టే రాజశేఖర్,గాదెల ఝాన్సీ,బండి మాధవరావు,బచ్చలకూర,వసీంఫజల్ , పోతగాని రమణ,నాగరాజు, పంది రాజు గౌడ్,అల్లే సాయి,ప్రతిభారెడ్డి,అన్నపూర్ణ, దామా స్వరూప తదితర నాయకులు పాల్గొన్నారు.

డిసెంబర్ 9 నాటికి వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 15 వ డివిజన్ వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల కల్పన పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వచ్చే డిసెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో, అప్పటికల్లా కాలనీలోని ఇళ్ల నిర్మాణాలన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క పని కూడా మిగిలి ఉండకూడదని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.కాలనీలో అంతర్గత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖాన,అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీ చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా,రావాల్సిన బిల్లులన్నింటినీ ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.



అన్ని హంగులు, ఆహ్లాదకరమైన వాతావరణంతో వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ కాలనీగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు. ?పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తయ్యేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

నేలకొండపల్లి మండల కార్యదర్శి పాల్తియా శ్రీనివాసరావు



నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రజా జ్యోతి: వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...రైతుల కష్టం ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఎల్ నీలో ప్రభావంతో పంటలు సరిగా పంట లేక నరకయాతన అనుభవిస్తున్న రైతుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి ప్రైవేట్ వ్యాపారులు మిల్లర్లు సిండికేట్గా ఏర్పడి ఇస్తారాజ్యంగా వరి ధాన్యం ధరలు తగ్గిస్తున్నారు రైతుల వద్ద ధాన్యం ఉన్నప్పుడే కొనుగోలు చేయకుండా ఆలస్యం చేసి ఆ తరువాత కొనుగోలు చేస్తే రైతులకు ప్రయోజనం ఉండదు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం ఆసరాగా చేసుకుని మిల్లర్లు అందరూ కలిసి సిండికేట్ అయి ధరలను భారీగా తగ్గిస్తున్నారు రోజుకు వంద రూపాయలు చొప్పున ధర తగ్గిపోతూ రైతులకు కోలుకొని విధంగా తీవ్ర నష్టం జరుగుతుంది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను వ్యాపారులు అందరూ తప్పనిసరిగా ప్రభుత్వం రేటుకే కొనుగోలు చేసేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలి ప్రభుత్వానిబందులను ఉల్లంఘించి తక్కువ ధరకు కొనుగోలు చేసే వ్యాపారాలను మిల్లర్లపై ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి సన్న రకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర అదనంగా బోనస్సు కలిపి పూర్తి మొత్తాన్ని వ్యాపారస్తులు మిల్లర్లు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుంది తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి పాల్తియా శ్రీనివాసరావు

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుమ్మల యుగేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అవసరమైన మరమ్మతు పనులను చేపట్టేందుకు తన వంతు సహకారం అందిస్తానని,మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించాలని కోరారు.గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్ పాలకుర్తి , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ ,గ్రేడ్-× లైబ్రేరియన్ సి.మాల్సూరు , జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కే.వి.ఎస్.ఎల్.ఎన్. రాజు పాల్గొన్నారు.అలాగే గ్రేడ్-××× లైబ్రేరియన్లు బాబు, వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది,పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత,పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నేటి బాలలే రేపటి పౌరులు సెక్టార్ సూపర్వైజర్ సుజాత

కల్లూరు నవంబర్ 14 ప్రజా జ్యోతి చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని వాచ్య నాయక్ తండా అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ మాట్లాడుతూ నేటి బాలల రేపటి పౌరులని పిల్లల భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని అన్నారు పుట్టినప్పటి నుండి 18 ఏళ్ల వయసు వరకు పిల్లలకు మంచి నడవడిక సత్ప్రవర్తన నాణ్యమైన విద్య, ఆరోగ్యం అవసరమైన వనరులు అందేలా చూడాలన్నారు భావితరాల్లో దేశానికి గొప్ప నాయకులు, ఉన్న అధికారులు తయారయ్యేలా ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, ఉపాధ్యాయులు రాంబాబు, ఆదినారాయణ, స్వామి, సక్కుబాయి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రాధా, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



ఎస్.బి.ఐ.టి. లో ఘనంగా నెక్సోరా స్వాగత వేడుకలు





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక స్వర్ణ భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్.బి.ఐ.టి.), కళాశాలలోని ఎం.బి.ఏ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశం పొందిన ఎం.బి.ఏ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నెక్సోరా పేరుతో స్వాగత కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం నూతన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు,కళాశాల వాతావరణం, విద్యా విధానాలు, క్రమశిక్షణ, భవిష్యత్తు అవకాశాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో మేనేజ్‌మెంట్ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు కేవలం విద్యాపరమైన ప్రతిభకే పరిమితం కాకుండా నాయకత్వ లక్షణాలు,కమ్యూనికేషన్,నిర్ణయాత్మక సామర్థ్యం,టీమ్‌వర్క్ వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ ఉన్నతమైన కెరీర్ లక్ష్యాలను సాధించాలని కళాశాల వైస్ ఛైర్మన్ కె.శ్రీచైతన్య ఆకాంక్షించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్‌కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం యుద్ధాలతో ఆర్థికంగా అస్తవ్యస్తమైన తరుణంలో ఆర్థిక అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం నూతన విద్యార్థులు తమను తాము పరిచయం చేసుకుంటూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికి, కళాశాల అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, ఎం.బి.ఏ. విభాగ అధిపతి డా పి.రామకృష్ణ,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్ల పంపిణీ హర్షణీయం

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున



తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి నవంబర్ 14: కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం ద్వారా నూతనంగా పింఛన్లు మంజూరు చేసి లబ్ధిదారులకు అందించడం హర్షణీయమని బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పింఛను లబ్ధిదారులకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. వయోభారంతో పనులు చేసుకోలేని వృద్ధులకు, కుటుంబ పోషణ భారం మోస్తున్న వితంతువులకు, శారీరక వైకల్యంతో ఉపాధి పొందలేని దివ్యాంగులకు ప్రతినెలా అందే పింఛను ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి వారికి ఆర్థిక చేయూత అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛను సొమ్ము లబ్ధిదారుల నిత్యావసర ఖర్చులకు, మందుల కొనుగోలుకు, వ్యక్తిగత అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన వారు ఎవరూ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ పేదల జీవితాల్లో భరోసా నింపాలని ఆకాంక్షించారు. చేయూత పింఛన్ల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

గోకినేపల్లి ఎస్సీ కాలనీలో రూ.43,25 లక్షలతో సీసీ రోడ్డు రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం



ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజల చిరకాల కోరిక నెరవేరే దిశగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.43,25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ రోడ్డు నిర్మాణం తో కాలనీలో రాకపోకల ఇబ్బందులు తొలగి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందనుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన ఎంతో అవసరమని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీలో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మినేని రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ పెరంపల్లి శ్రీను, ఉపసర్పంచ్ మీగడ శ్రీను, ఎస్టీ సెల్ బాబు నాయక్, జిల్లా నాయకులు మీగడ శ్రీనివాసరావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, పొనం రమేష్, మీగడ బాబు, బొప్పి వంశీ, గుంజలూరి గంగాధర్, గౌతమ్, తోట మల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ఎం ఉద్యోగులు విధుల్లోకి తిరిగి చేరిక

ఖమ్మం జిల్లాలో 576 మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరడం హర్షణీయం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న 576 మంది ఉద్యోగులు గత 32 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తాత్కాలిక విరామం ప్రకటించి, నేటి నుంచి తిరిగి విధుల్లో చేరారు.ఈ నెల 13-11-2026న వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్, ఎన్ హెచ్ ఎం సంచాలకుల కార్యాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి, మూడు నెలల్లోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో ఎన్ హెచ్ ఎం,జేఏసీ ఉద్యోగులు సానుకూల నిర్ణయం తీసుకొని ప్రజలకు అందించే వైద్య ఆరోగ్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తిరిగి విధుల్లో చేరడం అభినందనీయమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు.జిల్లాలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించడంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదని, అందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో సత్తా చాటిన విజ్ఞాన్ విద్యార్థులు



కల్లూరు, నవంబర్ 14 : ప్రజా జ్యోతి ఉమ్మడి జిల్లా స్థాయి ప్రొహీబిషన్ అండ్ ఎక్ససైజు శాఖ అధ్యర్యంలో 10 వ. తరగతి వరకు నిర్వహించిన యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం క్విజ్ పోటీలలో కల్లూరు "విజ్ఞాన్ విద్యానికేతన్" విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల కరెస్పాండంట్ ఖా. ఇస్మాయిల్ గారు తెలిపినారు. ఉమ్మడి జిల్లాల నుండీ 320 పాఠశాలలు నుండీ 1040 మంది విద్యార్థులు పాల్గొనగా విజ్ఞాన్ విద్యార్థులు ఎండి. అబ్దుల్ నీ జాబ్, టి . సిదీక్ష బహుమతులు గెలిపొందినారు. పాఠశాల కరెస్పాండంట్ షేక్. ఇస్మాయిల్ మాట్లాడుతూ మా పాఠశాల యందు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించటం జరుగుతుంది అని అందులో భాగంగా విజయం సాధించటం జరిగింది. విజయం సాధించిన విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లి దండ్రులు అభినందించినారు.

అంగన్వాడీల్లో కోడి గుడ్ల కొరత

తిరుమలాయపాలెం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి.. పోషకాహార లోపాన్ని నివారించాలి.. గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడాలి.. ఇదీ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్దేశించుకున్న ప్రధాన లక్ష్యం. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా.గత వారం రోజుల నుండి జరగడం లేదనే విషయం ఆందోళన కలిగిస్తోంది. చిన్నారులకు పౌష్టికాహారంలో కీలకమైన కోడిగుడ్లే అందకపోతే వారి ఆరోగ్య పరిరక్షణ ఎలా సాధ్యమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ లక్ష్యాలు ఒకవైపు.. క్షేత్రస్థాయిలో అమలు మరోవైపు అన్నట్లుగా పరిస్థితి తయారైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నిర్ణీత ఆహార ప్రణాళిక ప్రకారం పౌష్టికాహారం అందించాల్సి ఉంటుంది. అందులో కోడిగుడ్లకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రోటీన్లు, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉండే గుడ్లు పిల్లల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయి. అయితే మండలంలోని పలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు సరఫరా కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుడ్లు కేంద్రాలకు చేరకపోవడంతో లబ్ధిదారులకు వాటి పంపిణీ ప్రశ్నార్థకంగా మారింది. అసలు సరఫరా ఎందుకు నిలిచిపోయింది? బాధ్యత వహించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. బాల్యంలో సరైన పోషకాహారం అందకపోతే పిల్లల శారీరక ఎదుగుదలపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారం ఎంతో కీలకం. అలాంటి కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా లేకపోవడం ప్రభుత్వ పౌష్టికాహార లక్ష్యానికే విఘాతం కలిగించే అంశం. ఒకవైపు చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని చెబుతుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో గుడ్లు కూడా అందకపోవడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన ఆహార పదార్థాలు సకాలంలో చేరేలా చూడటం, వాటి పంపిణీని పర్యవేక్షించడం ఐసీడీఎస్ అధికారుల బాధ్యత. ప్రతి కేంద్రాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేసి అక్కడి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి. గుడ్ల సరఫరా జరగకపోతే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సరఫరా పునరుద్ధరించాలి. కానీ మండలంలోని పలు కేంద్రాలకు గుడ్లు చేరడం లేదనే పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుగుతోందా? లేక కార్యాలయాలకే పరిమితమవుతోందా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి ఎన్ని గుడ్లు సరఫరా చేయాలి? చివరిసారిగా ఎప్పుడు సరఫరా చేశారు? ఏ కారణంతో సరఫరా నిలిచిపోయింది? అనే అంశాలపై అధికారులు సమగ్ర పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. సరఫరా సంస్థల వివరాలు, కేంద్రాల నిల్వ రికార్డులు, పంపిణీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే అసలు విషయం బయటపడే అవకాశం ఉంది. సరఫరా వ్యవస్థలో ఎక్కడ లోపం ఉందో గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తిరుమలాయపాలెం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లా ఐసీడీఎస్ ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి మండలంలోని అన్ని కేంద్రాల పరిస్థితిని పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారంలో ఎలాంటి కోతలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా పౌష్టికాహార పథకాలను అమలు చేస్తుంటే, వాటి అమలులో ఇలాంటి లోపాలు ఎందుకు తలెత్తుతున్నాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు చేరనప్పుడు పథకం లక్ష్యం ఎలా నెరవేరుతుంది? చిన్నారుల పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యానికి బాధ్యులెవరు? ఇప్పటికైనా ఐసీడీఎస్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారా? లేక చిన్నారుల పౌష్టికాహారం గాలిలో కలిసిపోవాల్సిందేనా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

విద్యార్థులే.. ఉపాధ్యాయులు

తరగతి గదిలో సరికొత్త సందడి!

యర్రబోయినపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కల్లూరు నవంబర్ 14 : ప్రజా జ్యోతి బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. సాధారణంగా తరగతి గదిలో ఉపాధ్యాయుల నుంచి పాఠాలు నేర్చుకునే విద్యార్థులు.. ఈసారి ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు చెప్పడం,ప్రశ్నలు అడగడం, సమాధానాలు రాబట్టడం వంటి కార్యక్రమాలతో తరగతి గదుల్లో సరికొత్త సందడి నెలకొంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధిస్తున్న తీరును అసలైన ఉపాధ్యాయులు ఆసక్తిగా పరిశీలించారు. చిన్నారుల్లో దాగి ఉన్న బోధనా నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను చూసి అభినందించారు. కొందరు విద్యార్థులు ఉపాధ్యాయుల మాదిరిగా బోర్డుపై పాఠ్యాంశాలను రాస్తూ, తోటి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా.. ఉపాధ్యాయ వృత్తి పట్ల అవగాహన, బాధ్యత, గౌరవాన్ని పెంపొందించేలా సాగింది. తరగతి గదిలో పాఠాలు వినే స్థాయి నుంచి పాఠాలు చెప్పే స్థాయికి చేరిన విద్యార్థులు తమలోని ప్రతిభను చాటుకున్నారు. బాలల దినోత్సవం అంటే కేవలం ఆటపాటలు, వేడుకలకే పరిమితం కాకుండా.. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీసి, వారి ఆలోచనలకు వేదిక కల్పించడమేనని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ప్రతి చిన్నారిలోనూ ఒక ఉపాధ్యాయుడు, నాయకుడు, సృజనశీలి దాగి ఉంటాడనే విషయాన్ని ఈ వినూత్న వేడుకలు మరోసారి నిరూపించాయి.

గీతాంజలి స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఆకట్టుకున్న ఫైర్ రవి మ్యాజిక్ షో



ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో బాలల దినోత్సవాన్ని సందర్భంగా గీతాంజలి స్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మ్యాజిక్ షో చిన్నారులను ఎంతగానో ఆకట్టుకుంది. మ్యాజిక్ ప్రదర్శనలతో విద్యార్థులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై . నాసరయ్య, ప్రిన్సిపాల్ శోభారాణి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులతో కలిసి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకతను, ఆనందాన్ని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చిన్నారుల నవ్వుల మధ్య, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సిపిఎం నాయకురాలు కృపమ్మకు ఘన నివాళి.



ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి) ముదిగొండ.మండల పరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లిలో సిపిఎం సీనియర్ నాయకులు, అమరజీవి బొజ్జ గాంధీ సతీమణి బొజ్జ కృపమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది.ఈసందర్భంగా కుటుంబసభ్యులు,పార్టీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్థూపాన్ని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొజ్జ గాంధీ కుటుంబం గ్రామములో పార్టీ అభివృద్ధికి కృషి చేసి,ప్రజలకు అనేక సేవలందించారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్. మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం.నాయకులు టీఎస్ కళ్యాణ్,కూరపాటి శ్రీనివాసరావు,మరికంటి వెంకన్న, పండ్రకొల రాంబాబు,కె కుటుంబరావు, బొజ్జ వెంకట్, మాదారపు సత్యనారాయణ, శ్రీనివాసరావు,ముత్తయ్య, మంగయ్య, జంగం వెంకట రాములు,కె రామచంద్రం, అబ్బూరి బుజ్జిబాబు,బొజ్జ గాంధీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చందన పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం.

విద్యార్థుల సందడితో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు..

పాలేరు ఆర్.సీ నవంబర్ 14 ప్రజా జ్యోతి మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంలోని చందన పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని కూడా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్‌లలో ఒకరు జిల్లా కలెక్టర్ ,మరొకరు డిప్యూటీ కలెక్టర్,ఉపాధ్యాయులుగా ఇలాంటి పాత్రల్లో ఒకరోజు తమ పాత్రలను సమర్థవంతంగా పోషించి ఆకట్టుకున్నారు. దీంతో పాఠశాల వాతావరణం సందడి నెలకొంది.. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు వివిధ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ



కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బత్తిని నాగార్జున ,ప్రిన్సిపాల్ బోడబట్ల శ్రీనివాసులు , డైరెక్టర్ నల్లా నర్సిరెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన సమావేశం

ప్రతి కుటుంబం నుంచి ఒక్కరికే దరఖాస్తు అవకాశం..

ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల బీమా.

మండల ప్రత్యేక అధికారి. తుంబూరు. సునీల్ రెడ్డి

పాలేరు ఆర్.సీ నవంబర్ 14 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై కూసుమంచి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీవో జస్వంత్ కుమార్, తహసీల్దార్ డి సైదులు (ఎంఆర్ఓ), ఎంపీవో హనుమంతరావు పాల్గొన్నారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పథకం ప్రారంభమైన అనంతరం అన్ని గ్రామపంచాయతీల్లో దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, మిగతా కుటుంబ సభ్యులు భార్య లేదా పిల్లలు నామినీలుగా ఉండవచ్చని వివరించారు.

దరఖాస్తుదారుడు ప్రమాదవశాత్తు మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.5 లక్షల బీమా సాయం అందించనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డు ప్రకారం దరఖాస్తుదారుడి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య



ఉండాలని, నామినీకి వయోపరిమితి లేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జన్మించిన వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని వివరించారు.ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం అనంతరం గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంపీడీఓ జస్వంత్ కుమార్ తెలిపారు. ప్రతి 50 ఇళ్లకు ఒక కౌంటర్ చొప్పున అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, ఒక్కో కౌంటర్‌లో ఇద్దరు అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారని వెల్లడించారు. పథకానికి సంబంధించి ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమాజ ఐక్యతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

మద్దులపల్లి జగదాంబ సేన కార్యకర్తల సమావేశంలో రాములు మహారాజ్ పిలుపు.

పాలేరు ఆర్.సీ నవంబర్ 14 ప్రజా జ్యోతి హిందూ సమాజంపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని జగదాంబ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రాములు మహారాజ్ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీ మద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన జగదాంబ సేన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాములు మహారాజ్ మాట్లాడుతూ రానురాను హిందూ మతం కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సమాజంపై



జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ఏకమై ముందుకు రావాలని కోరారు. కేవలం సంప్రదాయ వస్త్రధారణలో ఉన్నప్పుడే భక్తిని ప్రదర్శించడం కాకుండా, నిత్యం హిందూ సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన పెంపొందించుకుంటూ సమాజంలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. హిందూ ధర్మ పరిరక్షణకు ఐకమత్యంతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జగదాంబ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి హరి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గోపి సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శివకుమార్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పూజారి, వనపాల జానకమ్మతో పాటు పలువురు సాధువులు, శివశక్తులు, జగదాంబ సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ రూరల్ రిపోర్టర్ ధర్నాసి రాజుని అభినందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర.



కల్లూరు నవంబర్ 14 : ప్రజా జ్యోతి కల్లూరు మండల రూరల్ ఆంధ్రప్రభ విలేఖరిగా బాధ్యతలు చేపట్టిన ధర్నాసి రాజుని సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు శాలువాతో సత్కరించి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా రిపోర్టర్ గా బాధ్యతలు చేపట్టిన రాజును అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐ జేయు) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ కల్లూరు మండల అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఖమ్మం జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బైర్ల. వెంకటేశ్వర్లు(బి.వి), ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఉపాధ్యక్షులు ధర్నాసి కరుణాకర్ రావు, మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కొత్తపల్లి నాగబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు ధర్నాసి సతీష్ కుమార్, సీనియర్ ప్రైవేట్ అధ్యాపకులు(జె. ఎల్)కోట. వెంకటేశ్వర్లు (కేవీ)తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగహన కల్పించాలి



ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి) ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని గురించి అవగాహన సదస్సులో తహసిల్దార్ బాజ్జి ప్రసాద్ మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాలు కలిగిన వారికి మాత్రమే జీవిత బీమా వర్తిస్తుంది. అని అన్నారు.జీవిత బీమా పథకానికి కుటుంబానికి ఒక్కరు మాత్రమే అర్హులు. నవంబర్ 19 నుంచి ఈ భీమ పథకం నమోదు ప్రారంభమవుతుంది. అర్హులు జీవిత బీమా పథకాన్ని నమోదు చేసుకునేందుకు ఆయా గ్రామా ల్లో సెంటర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.అర్హులైన ప్రతి ఒక్కరు ఈ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమం లో మండల స్థాయి అధికారులు కార్యదర్శిలు, సర్పంచ్ ల కు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ప్రత్యేక అధికారి మాధవి, తహసీల్దార్ బాజ్జి ప్రసాద్ యంపివో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పేరుతో ధరల దోపిడీ!

-మొదటిపేజీ తరువాయి

గరిష్ఠ చిల్లర ధరలను సైతం ఖాతరు చేయకుండా ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినియోగదారుల్లో ఆగ్రహం కలిగిస్తున్నాయి. మరోవైపు దొడ్డి బియ్యాన్ని శుద్ధి చేసి సన్నబియ్యం పేరుతో విక్రయిస్తున్నారనే ఆరోపణలతో పాటు, పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం సైతం పక్కదారి పట్టి సన్నబియ్యం రూపంలో మార్కెట్లో అమ్మకాలు సాగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇన్ని ఆరోపణలు వినిపిస్తున్నా తిరుమలాయపాలెం మండలంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని పలు కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో నిర్ణీత ధరల కంటే అధికంగా వసూళ్లు చేస్తున్నారంటూ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల్లో ధరల పట్టికలు ప్రదర్శిస్తున్నారా? బియ్యం సంచులపై ముద్రించిన ధరలకే విక్రయిస్తున్నారా? నిర్ణయించిన గరిష్ఠ ధరలను వ్యాపారులు పాటిస్తున్నారా? అనే అంశాలను పరిశీలించాల్సిన అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో ఎంతమేర పర్యవేక్షిస్తున్నారన్నది ప్రశ్నగా మారింది. దొడ్డి బియ్యాన్ని మరింత శుద్ధి చేసి సన్నబియ్యం పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినియోగదారుల నుంచి వినిపిస్తున్నాయి. బియ్యం రకం, నాణ్యతపై స్పష్టత లేకుండానే సన్నబియ్యం ధరలు వసూలు చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బియ్యం రూపం మారితే దాని ధర కూడా అమాంతం మారిపోతుందా? పేరులో సన్నబియ్యం అని ఉంటే చాలు.. ధరకు హద్దులు ఉండవా? అన్న ప్రశ్నలు వినియోగదారుల్లో తలెత్తుతున్నాయి. ఇక ఈ వ్యవహారంలో మరో ఆసక్తికరమైన ఆరోపణ తెరపైకి వస్తోంది. పేదలకు ఉచితంగా పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం సైతం పక్కదారి పడుతోందని, వాటిని సేకరించి శుద్ధి చేసిన అనంతరం సన్నబియ్యం రూపంలో మార్కెట్లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం వ్యాపారుల గోదాములు చేరి, చివరకు సన్నబియ్యం పేరుతో అధిక ధరలకు అమ్ముడవుతోందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యానికే సన్నబియ్యం ముసుగు వేస్తే ఇక సామాన్య వినియోగదారుడికి నాణ్యమైన బియ్యం అందేదెలా? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవాలను తేల్చాల్సిన బాధ్యత పౌరసరఫరాల శాఖ అధికారులపై ఉంది. ఒకవైపు ప్రభుత్వం ధరల నియంత్రణకు ఆదేశాలు జారీ చేస్తూ, ఉల్లంఘనలకు పాల్పడే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తోంది. మరోవైపు రేషన్ బియ్యం అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా పెట్టాల్సిన యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఎంతవరకు పనిచేస్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బియ్యం దుకాణాలు, సూపర్ మార్కెట్లు, టోకు వ్యాపార కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నా తనిఖీల జాడ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం బీపీటీ, కేఎన్ఎం రకాల బియ్యానికి కిలోకు రూ.66, ఆర్ఎన్ఆర్ (తెలంగాణ సోనా) రకానికి రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలకు రూ.79 గరిష్ఠ చిల్లర ధరలను నిర్ణయించింది. నిర్ణీత ధరలకు మించి విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అయినప్పటికీ స్థానికంగా ధరల ఉల్లంఘనలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు రావడం ప్రభుత్వ ఆదేశాల అమలుపై అనుమానాలు రేకెత్తిస్తోంది. కాగితాలపై ధరలు నిర్ణయించడం ఒక ఎత్తయితే, వాటిని వ్యాపారులు పాటించేలా చూడటం మరో ఎత్తు. ఈ రెండో బాధ్యతను నిర్వర్తించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది.

తిరుమలాయపాలెం మండలంలోని బియ్యం దుకాణాలు, సూపర్ మార్కెట్లు, టోకు వ్యాపార కేంద్రాల్లో పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. బియ్యం రకం, నాణ్యత, తూకం, విక్రయ ధరలను పరిశీలించడంతో పాటు రేషన్ బియ్యం నిల్వలు, అక్రమ కొనుగోళ్లు, విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రభుత్వ హెచ్చరికలు ప్రకటనలకే పరిమితమై, వ్యాపారుల ఇష్టారాజ్యమే నడుస్తుందనే విమర్శలకు మరింత బలం చేకూరే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి సామాన్య వినియోగదారులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రాత్రి వేళల్లో ఆగని ఇసుక మాఫియా

-మొదటిపేజీ తరువాయి

ఇసుక రవాణాకు అడ్డుకట్ట లేదా.? అంటూ మండల ప్రజలు అంటున్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం బహిరంగంగానే ఇసుక ట్రాక్టర్ అక్రమంగా తరలిస్తుండడం చూసి స్థానికులు ఆశ్చర్యపోయారు. ఇంత బహిరంగంగా జరుగుతున్న అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు అనేది మండల ప్రజల్లో నడుస్తున్న చర్చ. అంత జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అనుమతులు ఉంటే పగటిపూట తోలకాలు జరపాలి. ఇసుక మాఫియా దారులకు రాత్రి వేళల్లో ప్రభుత్వ నిబంధనలు వర్తించవా .? అన్నట్లుగా స్థానికులు అంటున్నారు. మరొక విషయం ఏమిటంటే అనుమతులు తీసుకుంటే అనుమతులు ఒకచోట – తోలకాలు మరొకచోట జరుగుతున్నట్లు తెలుస్తుంది. అధికారులు తనిఖీలు చేస్తున్నారా మాకెందుకులే అని వదిలేస్తున్నారా.? ట్రాక్టర్లను పట్టుకుంటున్న ఇసుక మాఫియా మాత్రం ఆగటం లేదు. ప్రభుత్వం మాత్రం అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్న అధికారులు మాత్రం ఆ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక మాఫియాదారులు మరింతగా రెచ్చిపోతున్నారు. ఇక మాకు అడ్డు ఎవరు లేరు అనుకోని రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా ను కొనసాగిస్తున్నారు. ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవలసిన అధికార యంత్రాంగం సంబంధిత శాఖల అధికారులు ఇసుక వ్యాపారులతో కుమ్మక్కై మూడు పువ్వులు ఆరు కాయలుగా దందాలు కొనసాగిస్తున్నట్లు మండలంలో పెద్ద ఎత్తున ధూమారం రేగుతుంది. ప్రతిరోజు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని తెలిసి కూడా అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఇసుక మాఫియా తో కొంతమంది అధికారులు కుమ్మక్కైనట్లు మండలంలో ఆరోపణలు కూడా వస్తున్నాయి.? అందుకే అక్రమ ఇసుక రవాణాను అరికట్టడం లేదని అధికారులపై మండిపడుతున్నారు. ఇంత బహిరంగంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే అధికారుల అండతోనే ఈ దంద కొనసాగుతున్నట్లు మండలంలో జోరుగా చర్చించుకుంటున్నారు. ఇసుక మాఫియా పై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారంటూ మండలంలో జోరుగా ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక మాఫియా అధికారులతో చేతులు కలిపి రాత్రి వేళల్లో ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుందని తెలిసి కూడా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అధికారులు ఈ ఇసుక మాఫియాను పట్టించుకోకుండా వారికి మద్దతుగా నిలుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఇసుక మాఫియా పై దాడులు చేస్తే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడ్డట్టే.? అంటున్నారు మండల ప్రజలు. ఈ విధంగా అధికారుల తీరు ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఇసుక మాఫియాను ఎవరు పట్టించుకోకపోవడంతో ఇసుక అక్రమార్కులు మరింతగా బరి తెగిస్తున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో దాడులు చేసి ఇసుక మాఫియాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.?

ఢిల్లీలో కాలుష్యం 400 దాటింది..

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకోవడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ గతంలో ఇచ్చిన 'అబ్ కీ బార్ 400 పార్' నినాదాన్ని ప్రస్తావిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ప్రస్తుతం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 400 మార్కును దాటడాన్ని ప్రస్తావిస్తూ.. ఆ నినాదం ఇప్పుడు మరో అర్థంలో నిజమైందని ఎద్దేవా చేసింది.

జైరాం రమేశ్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం ఎక్స్ వేదికగా స్పందించారు. 'అబ్ కీ బార్.. ఏక్యూఐ 400 పార్' అంటూ ప్రధాని నినాదాన్ని మార్చి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తరచూ ఉపన్యాసాలు ఇచ్చే ప్రధానిని 'ప్రవచనమంత్రి'గా అభివర్ణిస్తూ విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో 400కు పైగా లోక్‌సభ స్థానాలు సాధించాలన్న లక్ష్యంతో ఇచ్చిన నినాదం.. ఇప్పుడు ఢిల్లీ కాలుష్యం విషయంలో నిజమైందని పేర్కొన్నారు.

ఊపిరి తీసుకోవడమే కష్టంగా మారింది

ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ దిగజారుతోందని జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. గాలి విషపూరితంగా మారడంతో ప్రజలు శ్వాస తీసుకోవడానికే ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని, ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య కూడా అధికమవుతోందని విమర్శించారు.

400 దాటిన ఏక్యూఐ

నగరంలోని పలు గాలి నాణ్యత పర్యవేక్షణ కేంద్రాల్లో గత కొన్ని రోజులుగా ఏక్యూఐ 400 నుంచి 500 మధ్య నమోదవుతున్నట్లు కథనంలో పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీ సగటు ఏక్యూఐ కూడా 400 మార్కును దాటింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

అయ్యప్ప భక్తులకు భారీ ఊరట..

శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు భారీ ఊరట లభించింది. యాత్రలో అత్యంత కీలకమైన చలక్కాయం–పంబ రహదారి ఆధునికీకరణ పనులు రికార్డు సమయంలో పూర్తయ్యాయి. సుమారు రూ. 15 కోట్ల వ్యయంతో చేపట్టిన 4.5 కిలోమీటర్ల ఈ రహదారి పునరుద్ధరణను పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పీడబ్ల్యూడీ) కేవలం 30 రోజుల్లోనే విజయవంతంగా పూర్తి చేసింది. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న రెండు నెలల మండల–మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను యుద్ధప్రాతిపదికన ముగించారు. శబరిమల కొండపైకి కాలినడకన వెళ్లే భక్తులకు పంబ బేస్ క్యాంప్‌గా వ్యవహరిస్తుంది. రోడ్డు మార్గంలో వచ్చే అయ్యప్ప భక్తులు పంబ చేరుకోవడానికి చలక్కాయం–పంబ మార్గమే ప్రధాన ఆధారంగా ఉంది. రాబోయే వారాల్లో లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని తట్టుకునేలా, ప్రయాణాన్ని మరింత సురక్షితం చేసేందుకు ఈ మార్గాన్ని ఆధునిక ప్రమాణాలతో తీర్చిదిద్దారు. గతంలో ఇరుగ్గా ఉన్న ఈ రహదారిని 12 మీటర్ల వెడల్పుకు విస్తరించారు. ప్రమాదాలు జరగకుండా కీలక ప్రాంతాలు, ప్రమాదకరమైన మలుపుల వద్ద క్రాష్ బారియర్లు, సూచిక బోర్డులు, రోడ్డు మార్కింగ్స్ ఏర్పాటు చేశారు. అలాగే రహదారికి ఇరువైపులా కాంక్రీట్ ఇంటర్‌లాకింగ్ బ్లాక్‌లను సైతం అమర్చారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు నిర్మాణ గడువు 9 నెలలు కాగా, ప్రభుత్వం దీనిని అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుంది. ఆగస్టు 14న ఈ రోడ్డును ట్రావెన్‌కోర్ దేవస్వోం బోర్డు నుంచి పీడబ్ల్యూడీకి అప్పగించారు. అనంతరం సెప్టెంబర్ 17న పరిపాలనా అనుమతులు రాగా, సెప్టెంబర్ 30 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తయింది.